www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 26 ఫిబ్రవరి 2023
5
చిత్తూరు

టీచర్‌పై అట్రాసిటీ కేసు నమోదు

చిత్తూరు అర్బన్: మహిళా ఉపాధ్యాయురాలిని కులం పేరుతో దూషించిన టీచర్‌పై అట్రాసిటీ కేసు నమోదయ్యింది. చిత్తూరు నగరంలోని సంతపేట పిఎన్‌సి నగరపాలకోన్నత పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలు ఈనెల 6వ తేదీన సర్వీసు రిజిస్టర్ తీసుకొని గిరింపేట నగర బాలికోన్నత పాఠశాలకు వెళ్లి జీతాల బిల్లు పెట్టేందుకు మరో తోటి ఉపాధ్యాయుడు ఏకాంబరం రెడ్డిని కలిసారు. అందరూ ముందుగా తెచ్చి ఇచ్చారు . మీరు ఎందుకు ఆలస్యంగా వచ్చారని ఆగ్రహంతో ఆమెపై ఊగిపోతూ ఉండగా, గిరింపేట పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు ఆమెను కుర్చీలో కూర్చొమని చెప్పారు. ఈ నేపథ్యంలో ఏకాంబరం రెడ్డి ఆమె దళిత కులానికి చెందిన మహిళను ఎందుకు కుర్చీలో కూర్చోబెట్టి గౌరవిస్తారు అని కులం పేరుతో దూషించాడని మహిళా ఉపాధ్యాయురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం రాత్రి ఏకాంబరం రెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సిఐ నరసింహారాజు తెలిపారు .

ఇదే ఫైనల్...!

ఎంఎల్‌సి ఓటర్ల తుది జాబితా విడుదల / పట్టభద్రుల మొత్తం ఓటర్లు 3,81,181 / ఉపాధ్యాయులు మొత్తం 27,694

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్

ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎం.ఎల్.సి ఎన్నికల ఓటర్లతుది జాబితాను జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ హరినారాయణన్ శనివారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో విడుదల చేశారు. పట్టభద్రుల నియోజకవర్గానికి ఆరు జిల్లాల పరిధిలో 320 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు 3,81,181 ఇందులో పురుషులు-2,45,866 మహిళలు-1,35,284, ఇతరులు-31 ఉన్నారు. ఉపాధ్యాయుల నియోజకవర్గానికి 6 జిల్లాల పరిధిలో 175 పోలింగ్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఓటర్లు 27,694 ఇందులో పురుషులు- 16,825, మహిళలు-10,869 ఉన్నారు.

ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎం.ఎల్.సి ఓటర్లకు సంబంధించి 6 జిల్లాల పరిధిలో అన్నమయ్య, బాపట్ల, చిత్తూరు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు (నెల్లూరు), తిరుపతి జిల్లాల లో మొత్తం 320 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా మొత్తం 3,81,181 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎం.ఎల్.సి ఓటర్లకు సంబంధించి అన్నమయ్య,బాపట్ల,చిత్తూరు,ప్రకాశం,శ్రీ పొట్టి శ్రీరాములు (నెల్లూరు), తిరుపతి జిల్లాల లో మొత్తం 175 పోలింగ్ స్టేషన్ల పరిధి లో 27,694 మంది ఓటర్లు ఉన్నారు.

జిల్లాల వారీగా పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలు

ఎంఎల్‌సి ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తున్న జిల్లా రిటర్నింగ్ అధికారి కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు జిల్లా

	పట్టభద్రులు	ఉపాధ్యాయులు
పోలింగ్ స్టేషన్లు	48	31
మొత్తం ఓటర్లు	54,152	3,887
పురుషులు	35,189	2,341
స్త్రీలు	18,960	1,546
ఇతరులు	3	-

తిరుపతి జిల్లా

	పట్టభద్రులు	ఉపాధ్యాయులు
పోలింగ్ స్టేషన్లు	62	37
మొత్తం ఓటర్లు	86,941	6,132
పురుషులు	53,435	3,604
స్త్రీలు	33,494	2,528
ఇతరులు	12	-

అన్నమయ్య జిల్లా

	పట్టభద్రులు	ఉపాధ్యాయులు
పోలింగ్ స్టేషన్లు	21	15
మొత్తం ఓటర్లు	23,838	1,932
పురుషులు	15,490	1,180
స్త్రీలు	8,345	752
ఇతరులు	3	-

బాపట్ల జిల్లా

	పట్టభద్రులు	ఉపాధ్యాయులు
పోలింగ్ స్టేషన్లు	24	13
మొత్తం ఓటర్లు	26,390	1789
పురుషులు	17,626	1094
స్త్రీలు	8,763	695
ఇతరులు	1	-

ప్రకాశం జిల్లా

	పట్టభద్రులు	ఉపాధ్యాయులు
పోలింగ్ స్టేషన్లు	86	40
మొత్తం ఓటర్లు	82,225	5,789
పురుషులు	55703	3,691
స్త్రీలు	26,517	2,0898
ఇతరులు	5	-

నెల్లూరు జిల్లా

	పట్టభద్రులు	ఉపాధ్యాయులు
పోలింగ్ స్టేషన్లు	79	39
మొత్తం ఓటర్లు	1,07,635	8,165
పురుషులు	68,423	4,915
స్త్రీలు	39,205	3,250
ఇతరులు	7	-

సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు

ఉద్యమ నాయకులను గెలిపించండి : వామపక్షాలు

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా పోరాటాలను ఉక్కుపాదంతో అణచివేయడం దారుణమని, నిరంతరం ఉద్యోగ, కార్మికుల పక్షాన పోరాటం చేస్తున్న ఉద్యమ నాయకులను, పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని వామపక్షాలు పిలుపునిచ్చాయి. శనివారం సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం రాష్ట్ర నాయకులు దడాల సుబ్బారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ శాసనమండలిలో ప్రజా సమస్యలు ప్రస్తావిస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులపై దాడి చేస్తోందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి, తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమాలను అణిచివేయడం ఏంటని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసగిస్తున్నారని, అలాంటి పాలకులకు బుద్ధి చెప్పాలన్నారు. మేధావుల ఎన్నికలలో రాజకీయ రంగు తీసుకువచ్చిన ఏకైక ప్రభుత్వం వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వం అని విమర్శించారు .మేధావుల సభకు మేధావులను, ఉద్యమ నాయకులను పంపాలని పిలుపునిచ్చారు.ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు నియోజకవర్గం లో పోటీ చేస్తున్న పిడిఎఫ్ పట్టభద్రుల అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి, టీచర్ అభ్యర్థి పి.బాబురెడ్డి ల గెలుపు కోసం జిల్లాలో ఉన్న వామపక్ష కార్యకర్తలందరూ కషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు గోపీనాథ్, సత్యమూర్తి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన వారందరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని ప్రకాశం - నెల్లూరు - చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు కాటమనేరి భాస్కర్ అన్నారు. శనివారం చిత్తూరు పిసిఆర్ హైస్కూల్, కాలేజీ, కన్నన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, గుడిపాల మండలంలో పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఓటు హక్కు కలిగిన వారు ఓటు హక్కును వినియోగించు కొనేలా అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల పరిశీలకుల వెంట రెవిన్యూ డివిజన్ అధికారి రేణుక పాల్గొన్నారు.

సునీత కుటుంబానికి న్యాయం చేయాలి

నిందితుని కఠినంగా శిక్షించాలి
జాతీయ రహదారిపై నిరసన
డిప్యూటీ సిఎం హామీతో విరమణ

ప్రజాశక్తి - కార్వేటినగరం

రోడ్డు ప్రమాదంలో మతి చెందిన సునీత కుటుంబానికి న్యాయం జరగాలని, నిందితుడ్ని కఠినంగా శిక్షించాలని పద్మసరస్సు ఎస్టీకాలనీ వాసులు శనివారం చిత్తూరు - పుత్తూరు జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిప్పర్ డ్రైవర్ విచక్షణా రహితంగా రొడ్డుపై ఉన్నవారిని తొక్కుకుంటూ వెళ్లడంతోనే సునీత(25) మతి చెందిందని, ఉదయ్ కిరణ్ (27)కు కాళ్లు నుజ్జు నుజ్జు అయ్యాయని ఆరోపించారు. అలాంటి నిందితుడ్ని కఠినంగా శిక్షించాలని పోలీసులను డిమాండ్ చేశారు. అలాగే నిర్లక్ష్య సమాదానం చెబుతున్న టిప్పర్ యజమానిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించాలని, తమకు న్యాయం జరిగేంత వరకూ నిరసన ఆగబోదని అన్నారు. సమాచారం. అందుకున్న నగిరి డీఎస్పీ రవికుమార్, సీఐలు చంద్రశేఖర్, రాజశేఖర్‌తో పాటు ఎస్.ఐ దస్తగిరి అక్కడికి చేరుకుని ఎంత సర్ది చెప్పినా నిసరనను రెండు గంటల పాటు కొనసాగించడంతో జాతీయ రహదారిపై కిలో మీటర్ మేరా వాహనాలు బారులు తీరాయి.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం : డిప్యూటీ సిఎం

శుక్రవారం రాత్రి టిప్పర్ ఢీకొని మృతిచెందిన సునీత కుటుంబానికి న్యాయం చేస్తామని డిప్యూటీ సిఎం కళత్తూరు నారాయణస్వామి హామీ ఇచ్చారు. జాతీయ రహదారిలో ఆందోళన చేస్తున్నారని విషయం తెలుసుకున్న నారాయణస్వామి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సునీత కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. దీంతో బాధితులు నిరసన విరమించారు. నారాయణస్వామి మీడియాతో మాట్లాడుతూ సమాచారాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, స్పందించిన జగన్ సిఎం రిలీఫ్ ఫండ్ కింద సునీత కుటుంబానికి ఐదు లక్షలు, గాయపడిన ఉదయ్‌కుమార్‌కు రెండున్నర లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారని తెలిపారు. పోలీసులు

లారీడ్రైవర్‌ను, నిర్లక్ష్యధోరణితో సమాధానం ఇస్తున్న టిప్పర్ యజమానిని కఠినంగా శిక్షించాలన్నారు. వారి తరపున బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందేలా చూడాలన్నారు. తప్పతాగి టిప్పర్ నడిపి ప్రాణాలు తీసిన డ్రైవర్ లైసెన్స్ వెంటనే రద్దు చేయాలన్నారు. బాధిత కుటుంబానికి 25వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు.

అమ్మకావాలంటూ పిల్లల ఏడుపు

అమ్మకావాలి, అమ్మ ఎక్కడికి వెళ్లింది? అంటూ సునీత కుమార్తె వైష్ణవి (7), కుమారుడు రేష్మత్ (5)లు పిల్లల ఏడుపు అక్కడివారిని కలచివేసింది. 'మా అమ్మ ఎక్కడ? మాకు అమ్మ కావాలి' అంటూ అభం శుభం తెలియని చిన్నారులు అమాయకంగా నిరసనలో ప్లకార్డు చేతపట్టుకుని కన్నీళ్లు పెట్టడంతో అక్కడివారు చలించిపోయారు. అమ్మ వస్తుందని బంధువులు పిల్లల్ని బుజ్జగించారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన అవసరం

చిత్తూరుఅర్బన్: విజయం ది స్కూల్ 12వ వార్షికోత్సవం శనివారం స్థానిక పుత్తూరు రోడ్డులోని ఆర్‌వెల్ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా చిత్తూరు మండల విద్యాశాఖాధికారి సెల్వరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు విద్యార్థులు అవగాహన పెంచుకొనేలా తల్లిదండ్రులు శ్రద్ద వహించాలన్నారు. మరో విశిష్ట అతిధి విశ్రాంతి ఉపాధ్యాయులు వీర రాఘవులు నాయుడు మాట్లాడుతూ విద్యార్థులపై చదువుపట్ల ఒత్తిడి కలిగించకుండా స్వేచ్ఛగా చదివేలా ప్రోత్సహం అందించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సంస్కృతిక కార్యాక్రమాల్లో ప్రోత్సాహం అందించాలన్నారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ క్రీడా, సాంస్కృతిక పోటీల్లో విజేతలకు ఎంఈఒ సెల్వరాజ్ చేతుల మీదుగా అవార్డులు, ప్రసంశాపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి పాల్గొన్నారు.

కథా పురస్కారానికి రచనలు ఆహ్వానం

చిత్తూరుఅర్బన్: గంటా కమలమ్మ స్మారక కథా పురస్కారానికి రాయలసీమ కథకుల నుండి రచనలను ఆహ్వానిస్తున్నట్లు ,అవార్డు వ్యవస్థాపకులు గంటా మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2021-22 లలో ముద్రితమైన కథా సంపుటాలను మూడేసి ప్రతులను , గంటా మోహన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బంగారు పాలెం (పోస్టు అండ్ మండలం) ,చిత్తూరు జిల్లా,పిన్ కోడ్ 517416.. అనే చిరునామాకు , మార్చి 30 లోపు చేరేలా పంపాలని కోరారు. పురస్కార గ్రహీతను పదివేల రూపాయలు నగదు,జ్ఞాపికతో సత్కరించనున్నట్లు తెలిపారు.

సీజనల్ పంటలపై రైతులు దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు

రైతులు మామిడి పంటల సాగుపై దష్టి పెట్టడం కన్నా సీజనల్ పంటలపై దష్టి పెట్టి ఆదాయం గడించవచ్చని జిల్లా ఉద్యానవన శాఖ డిప్యూటీ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. గంగాధరనెల్లూరు మండలం 100 గొల్లపల్లె జైన్ ఫామ్ ఫ్రెష్ ఫ్యాక్టరీ లో మేనేజర్ సమీర్ శర్మ ఆధ్వర్యంలో మామిడిలో పూతదశ-పిందెదశలో తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చాలామంది రైతులు ఒకరిని చూసి మరొకరు మామిడి పంటల సాగుపై ఆసక్తి చూపుతున్నారని, అయితే దానివల్ల గిట్టుబాటు ధర లేకుండా రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో పండించే మామిడి పంటలకు ప్రపంచ దేశాల్లో మార్కెటింగ్ చేసుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. జిల్లాలో 1.60 లక్షల ఎకరాల్లో రైతులు మామిడి పంటలు సాగులో ఉందన్నారు ,అయితే ప్రతి సంవత్సరం 6 లక్షల టన్నుల వరకు దిగుబడి లభిస్తుంది అన్నారు. జిల్లా మామిడి అసోసియేషన్ యూనియన్ కార్యదర్శి గోవర్ధన్ బాబి మాట్లాడుతూ రైతులను

నమ్ముకుని పలువురు యజమానులు ఫ్యాక్టరీ లు ఏర్పాటు చేస్తున్నారని, అయితే ఫ్యాక్టరీ యజమానులను నమ్ముకుని రైతులు సాగు చేసుకోలేదన్నారు. మారుతున్న కాలాను గుణంగా మామిడి పంటలపై రైతులు అవగాహన పెంపొందించుకొని ఆ ప్రకారంగా మామిడి పంట అభివద్ధికి రైతులు కషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మామిడి పంటలపై మందుల పిచికారి చేసేందుకు రైతుల కోసం ఆరోగ్య భద్రత పరంగా సేఫ్టీ కిట్లను అధికారులతో కలిసి మేనేజర్ సమీర్ శర్మ పంపిణీ చేశారు. ఈ సమావేశంలో హార్టీకల్చర్ అగ్రానమీస్ట్ డాక్టర్ ప్రసాద్, నేచురల్ ఫుడ్స్ యజమాని బాబు రెడ్డి, జైన్ ఫ్యాక్టరీ ప్రొడక్షన్ అసిస్టెంట్ మేనేజర్ వి .ఎస్ .రావు, కోఆర్డినేటర్ చంద్రకుమార్ పాల్గొన్నారు.

27న వన్‌టౌన్‌లో వాహన వేలం

చిత్తూరుఅర్బన్: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చిత్తూరు వన్‌టౌన్‌లో ఈనెల 27వ తేది ఉదయం 10 గంటలకు అక్రమ మద్యం రవాణాలో పట్టుబడ్డ ఒక ద్విచక్ర వాహనాన్ని వేలం వేయనున్నట్లు వన్‌టౌన్ సిఐ నరసింహరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జీఎస్‌టి అకౌంట్ కలిగిన వారు వేలంలో పాల్గొన్న వచ్చని తెలిపారు.

సచివాలయాన్ని తనిఖీ చేసిన జెడ్పి సిఇఒ

చిత్తూరుఅర్బన్: మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 21వ డివిజన్ నందు గల మసీదు కుక్కల పల్లి వార్డు సచివాలయాన్ని శనివారం జెడ్పి సిఇఒ ప్రభాకర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డు సచివాలయము నందు డిస్ప్లే చేసిన సంక్షేమ పథకాలు , అర్హులైన లబ్ధిదారుల జాబితాను పరిశీలించి , అప్డేటెడ్ లిస్ట్ ను , వాల్ పోస్టర్ లను డిస్ప్లే బోర్డు నందు వెంటనే పెట్టాలని ఆదేశించారు. ఆన్లైన్ ఆఫ్ లైన్ అటెండన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు.అటెండన్స్ రిజిస్టర్ నందు ఎంట్రీస్ , మూవ్ మెంట్ రిజిస్టర్ నందు క్యాంపు వివరాలు వెంటనే నమోదు చేయవలయునని వార్డు సిబ్బందిని ఆదేశించారు. రోజు వారీ స్పందన , గ్రీవెన్స్ లను వెంటనే పరిష్కరించి , విధులందు అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని సూచించారు.

ఫైరింగ్‌లో మెళకువలు నేర్చుకోవాలి : ఎస్పి

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

ఏ.ఆర్. మొబిలైజేషన్‌లో భాగంగా జరుగుతున్న ఫైరింగ్ ప్రాక్టీసులో శనివారం గంగాధర్ నెల్లూరు వద్ద గల చిత్తూరు పోలీస్ డిపార్టుమెంటుకు చెందిన ఫైరింగ్ రేంజ్ నందు ఏ.ఆర్. సిబ్బంది, అధికారులు ఫైరింగ్ ప్రాక్టీసు నిర్వహిస్తుండగా చిత్తూరు ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఎస్పీ స్వయంగా పలు రకాల తుపాకులతో నీల్ పోజిషన్, స్టాండింగ్ పొజిషన్, లయింగ్ పొజిషన్ లో అత్యాధునిక ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేసి సిబ్బందిలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీసుల సేవలు చాలా కీలకమని, అత్యవసర సమయాలలో ప్రజల, ప్రభుత్వ, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని తెలిపారు. ఫైరింగ్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న అనుమానాలను నివత్తి చేసుకోవాలని సూచించారు. ఫైరింగ్ రేంజ్ నందు క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యం వహిస్తుందని కావున ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ ప్రాక్టీసెస్ ను జాగ్రత్తగా చేయాలన్నారు. ప్రతి ఒక్క బుల్లెట్టు టార్గెట్ (లక్ష్యం) వైపే బుల్ పడే విధంగా తర్ఫీదు పొందాలని సూచించారు, అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వేయాలని తెలిపారు. ఈ ఫైరింగ్ ప్రాక్టీసు నందు ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ జి.నాగేశ్వర రావు, ఎస్.బి. డి.ఎస్పీ శ్రీనివాస రెడ్డి, ఏ.ఆర్. డి.ఎస్పీ మురళి, చిత్తూరు ఈస్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగి రెడ్డి, ఆర్.ఐ. అడ్మిన్ నీలకంటేశ్వర రెడ్డి, గంగాధర నెల్లూరు ఎస్.ఐ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

'హైదరాబాద్' ఘటనతో... కుక్కల 'వేట'

కదలిన నగర పాలక సంస్థ
వీధికుక్కలకు స్టెరిలైజేషన్

ప్రజాశక్తి -చిత్తూరుఅర్బన్

వీధికుక్కల సంతతి పెరిగిపోయింది. ఒంటరిగా చిన్న పిల్లలు, పాఠశాల విద్యార్థులు, వృద్దులు వీధుల్లో చీకటి పడ్డాక వీధుల్లో నడవాలంటే వీధి కుక్కలు ఎక్కడ వెంటబడతాయోనన్న భయం వెంటాడుతోంది. ఉదయాన్నే వ్యాయామం కోసం వృద్దులు బయటకు రావాలంటే వీధికుక్కలు ఎక్కడ వెంకటబడి కరుస్తాయోనన్న భయంతో ఇబ్బంది పడుతున్నారు. చిత్తూరు నగరంలోని అనేక కాలనీల్లో వీధి కుక్కలు ఎక్కువయ్యాయి. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి కుక్కకాటుకు గురై రోజుకు 15 నుంచి 20 మంది వస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వీధి కుక్కలతో వేగలేకపోతున్నామంటూ నగర పాలక సంస్థ నిర్వహించే స్పందన కార్యక్రమానికి ఆరు నెలల వ్యవధిలో 15 ఫిర్యాదులొచ్చాయి. మరో వైపు ద్విచక్ర వాహన దార్ల వెంటపడ్డంతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల సంతపేటలో ద్విచక్రవాహనంపై వెళ్తుతున్న ఇద్దరు యువకుల వెంట వీధి కుక్కలు పడడంతో వాహనం అదుపుతప్పి గాయాలయ్యాయి. అలాగే రామ్‌నగర్ కాలనీ, దుర్గానగర్ కాలనీ, గంగనపల్లి లాంటి ప్రాంతాల్లో ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకున్నట్లు సమాచారం.

వెంబడిస్తున్న వీధికుక్కలు

వీధి కుక్కల సంతతి పెరిగిపోవడంతో చిన్న పిల్లలనుఒంటరిగా సమీపంలోని పాఠశాలకు పంపేందుకు

తల్లిదండ్రులు ఇబ్బందిపడుతున్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, వృద్దులు పొద్దుపొద్దున్నే, చీకటి పడ్డాక వ్యాయామం కోసం ఇంటి నుండి ఆలా వీధిలోకి వచ్చేందుకు భయపడుతున్నారు. వీధి కుక్కల సంతతి పెరగకుండా చర్యలు తీసుకోవాల్సిన నగర పాలక సంస్థ ఏడాదికో ఏడాదిన్నరకో స్టెరిలెజేషన్ పేరుతో నియంత్రించే ప్రయత్నం చేస్తున్నా వీధి కుక్కల సంతతిని మాత్రం తగ్గించలేక పోతున్నారు. వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందనే ప్రాంతాలు మినహా నగరంలోని అన్ని ప్రాంతాల్లో వీధి కుక్కలను తగ్గించేలా వాటిని పట్టుకొని స్టెరిలైజేషన్(సంతాన ఉత్పతి తగ్గించేలా మగ కుక్కలకు ఆపరేషన్) చేయడం లేదనే విమర్శలున్నాయి.

మేల్కొన్న నగర పాలక సంస్థ

వీధికుక్కలు పెరిగిపోయాయి వేగలేకపోతునాం అంటూ ప్రజలు నెత్తినేరు కొట్టుకున్నా పట్టించుకొని నగర పాలక సంస్థ అధికారులు హైదరాబాద్‌లో వీధికుక్కల భారిన పడ్డ చిన్నారి ఘటన తరువాత చలనం వచ్చిన్నట్లుంది. నగరంలోని ఆగ మేఘాల మీద శనివారం చిత్తూరు నగర కార్పొరేషన్ పరిధిలోని 38,32వ డివిజన్‌లో వీధి కుక్కల వేట చేపట్టారు. వీధుల్లో కనిపించే వీధి కుక్కలను పట్టుకొని తిరుపతిలోని పశు సంవర్ధకశాఖ ఆసుపత్రికి తరలిస్తున్నారు. వీరిని గమనించిన స్థానికులు మా వీధిలో కుక్కలెక్కువున్నాయి. మా వీధికి రండి మా వీధికి రండి అంటూ అనిమల్ బర్త్ కంట్రోల్ సిబ్బంది వెంటబడ్డారు. నగరంలోని 50 డివిజన్లలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉందని నగర పాలక సంస్థకు ప్రతి మూడు నెలలకో సారి అనిమల్ బర్త కంట్రోల్ సిబ్బంది ద్వారా వీధి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా రాత్రుల్లో ద్విచక్ర వాహనాల్లో నగరంలోని వీధుల్లో ప్రయాణం చేయాలంటే భయం వేస్తోదంటున్నారు.

వీధి కుక్కల నియత్రణకు స్టెరిలైజేషన్

నగరంలోని వీధి కుక్కల సంరక్షణ, వాటి జనాభా నియంత్రణ కోసం నగర పాలక సంస్థ చర్యలు చేపడుతున్నట్లు నగర కమిషనర్ అరుణ తెలిపారు. శనివారం నుండీ వీధికుక్కలకు స్టెరిలైజేషన్ కార్యక్రమం చేపడుతున్నాం. వీధుల్లో తిరిగే మగ వీధి కుక్కలను అనిమల్ బర్త్ కంట్రోల్ విభాగం సిబ్బంది పట్టుకొని స్టెరిలైజేషన్ చేయడంతో పాటు వీటిని ప్రత్యేక వాహనంలో తిరుపతి పశుసంవర్ధక శాఖ ఆస్పత్రికి తరలించి . అక్కడ వైద్యులు వీటికి స్టెరిలైజేషన్ నిర్వహించి, యాంటీ రేబిస్ టీకాలు వేస్తారు.

నగర కమిషనర్ డాక్టర్ జే. అరుణ.

ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలి

ప్రజాశక్తి-పాలసముద్రం: మండల పరిధిలోని అన్ని గ్రామ సచివాలయాల్లో ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ, బాధ్యతగా పని చేయాలని ఎంపీడీవో ఎస్ విద్యావతి తెలిపారు. శనివారం బాల కృష్ణాపురం, ఆముదాల సచివాలయాలను ఆమె సందర్శిం చారు. బాలకృష్ణాపురంలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు సమయ పాలన పాటించలేదని, సకాలంలో కార్యాలయం కూడా తెరవలేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఇలాంటి ఫిర్యాదులు మళ్లీ వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పలు సమస్యలతో గ్రామ సచివాలయానికి వచ్చిన ప్రజలతో స్నేహభావంగా మెలిగి వారి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం, తాగునీటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు తగు చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. మండల విస్తరణ అధికారి రమేష్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రకాశం సందర్శించి మేజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ డ్రైవ్‌పై ఆరా తీసి డ్రాపౌట్స్ ఉన్నారా అని యాక్షన్ ప్లాన్ పరిశీలించారు. వ్యాక్సిన్ ఎలా జరిగింది, ఎంతమంది పాల్గొన్నారని ఆరా తీశారు. అలాగే పాతపేటలో డాక్టర్ వైఎస్సార్ ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని కూడా తనిఖీ చేశారు. వ్యాధి నిరోధక టీకాలను, వ్యాక్సిన్ కోల్డ్ చైన్ సిస్టం, ఫార్మసీ ల్యాబ్, లేబర్ రూమ్‌లను పరిశీలించారు. ఫీల్డ్ స్టాఫ్ గురించి ఆరా తీశారు. అన్ని జాతీయ కార్యక్రమాలు జరిగేటట్లు చూడాలన్నారు. కార్యక్రమంలో జిల్లా డాక్టర్ విజయచంద్ర, డాక్టర్ శాలిని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ రికార్డుల తనిఖీ

ప్రజాశక్తి-వి.కోట: మండల కేంద్రమైన వి.కోట మేజర్ గ్రామపంచాయతీ ఒకటవ సచివాలయం రికార్డులను చిత్తూరు డివిజనల్ పంచాయతీ అధికారిణి టి లక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజల నుండి వచ్చే స్పందన పిటీషన్లను సత్వరం పరిష్కరించాలని, వీధి దీపాల నిర్వహణ, పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, ప్రజలకు శుభ్రమైన త్రాగునీరు అందించాలని సూచించారు. మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలో కార్యదర్శులు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 100% పన్నులు వసూలు చేయాలని ఆదేశించారు.

చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి-యాదమరి: మండలంలోని చిన్నంపల్లి, చెన్నారెడ్డిపల్లి గ్రామాల్లో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని శనివారం డిపిహెచ్ఎన్ఒ రేణుకప్రభ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో గర్భవతులకు, చిన్నారులందరికీ వ్యాధి నిరోధక టీకాలు అందించాలన్నారు. అలాగే మీరు అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్డేట్ చేయాలని సూచించారు. ప్రధానంగా ఎంఆర్ మొదటి డోసు, రెండవ డోసు, గర్భవతులకు ఇస్తున్న టీకాలు, ఐరన్ పోలిక్ మాత్రల నమోదుపై శ్రద్ధ చూపాలన్నారు. మాతా, శిశుమరణాలను పూర్తిగా నిర్మూలించేందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. మరోవైపు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు గాను ప్రతి బుధవారం సచివాలయంలోనూ ప్రతి శనివారం మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఈ వ్యాధి నిరోధక టీకాలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

గంగమ్మకు గొడుగుల వితరణ

ప్రజాశక్తి-పుంగనూరు: పట్టణంలో వెలిసిన సుగుటూరు గంగమ్మ, తూర్పు మొగసాల హరిజనవాడలోని తలుము గంగమ్మలకు గొడుగులను గతంలో ఇక్కడ పనిచేస్తున్న మున్సిపల్ కమిషనర్ కె లోకేష్ వర్మ అందజేశారు. ఈ సందర్భంగా శనివారం ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరేగింపు చేపట్టారు. జాతర ఊరేగింపునకు కావలసిన గొడుగులను చెన్నై నుంచి తెప్పించి పుంగనూరు ప్యాలెస్‌లోని సుగుటూరు గంగమ్మకు, తూర్పు మొగసాలలోని తలుము గంగమ్మకు రెండు గొడుగులను అందజేశారు. ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజు, భానుప్రసాద్‌లు మాట్లాడుతూ వితరణ పుంగనూరు నియోజకవర్గంతోపాటు చిత్తూరు జిల్లాలోని చాలా దేవాలయాల అభివద్ధికి కావలసిన ఎన్నో కార్యక్రమాలను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి చేశారన్నారు. వారి సేవలను ఆదర్శంగా తీసుకొని తాను కూడా పుంగనూరు గంగమ్మకి గొడుగులు అందజేసినట్టు తెలిపారు. ఎప్పటినుంచో అనుకుని వాటిని తమిళనాడులోని చెన్నై నగరంలో చేయించి పుంగునూరు తీసుకువచ్చినట్టు తెలిపారు. వేల సంవత్సరాలుగా పుంగనూరులో జరుగుతున్న గంగమ్మ జాతర ఇతర రాష్ట్రాల వారిని కూడా పుంగనూరుకు వచ్చి అమ్మవారిని దర్శించుకునేలా చేస్తుందని తెలియజేశారు. గొడుగులను తూర్పు పాలెం యువకులు, మహిళలు, పుర ప్రజలు మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో, పూలాభిషేకాలతో పురవీధుల్లో తిప్పి అమ్మవారి ఆలయాలకు అందజేయడం జరిగిందన్నారు. చిన్న రాయలు, పెంచుపల్లి కృష్ణప్ప, జయరాము, రాజేష్ పాల్గొన్నారు.

వాల్టా ఉల్టా....

పర్యావరణానికి తూట్లు

వేడుక చూస్తున్న రెవెన్యూ శాఖ

ప్రజాశక్తి-గుడిపల్లి:

మండలంలోని సోడిగానిపల్లి గ్రామ పంచాయతీ సౌనార్సనపల్లి గ్రామ రెవెన్యూకు సంబంధించిన సర్వే నంబర్ 25 లోని గుట్ట పోరంబోకు ఉంది. అందులోని భారీ చెట్లను సైతం ఇటీవల కాలంలో సౌన్నార్సనపల్లికి సంబంధించిన కొంతమంది వ్యక్తులు చెట్లను నరికి పర్యావరణ పరిరక్షణకు తూట్లు వేస్తున్నారని రైతు సురేష్, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం రెవెన్యూశాఖకు తెలిసినా నిమ్మకు నీరెత్తినట్ల వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. అలాగే గుట్ట పోరంబోకు నుండి 54 సర్వేనెంబర్ పైకి వెళ్లే రైతులను సైతం రోడ్డు లేదని అటకాయిస్తూ వాళ్లను మనోవేదనకు గురి చేస్తున్నారని రైతు సురేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. మండలంలో ఇదే తరహాలో చెట్లను నరికి వేస్తున్నా పట్టించుకొనే నాధుడే లేడని గ్రామస్తులు తెలిపారు. అదేవిధంగా మండలంలో విచ్చలవిడిగా ఇటుకల బట్టీలు ఏర్పాటు చేసి, ఉన్న చెట్లను నరికి వేస్తున్నారని దీనిపై గ్రామస్తులు ఫిర్యాదు చేయాలనుకుంటే అటవీ శాఖ సిబ్బంది రెవెన్యూ శాఖపై, రెవెన్యూ శాఖ, అటవీశాఖపై చెప్పుకుంటున్నట్టు తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇలాంటి వారిపై చర్యలు తీసుకుని పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని గ్రామస్తులు కోరారు.

మళ్లీ అధికారమే లక్ష్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి-పాలసముద్రం: గృహ సారథులు రోజుకు 10 ఇళ్లకు వెళ్లి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి 2024 లో పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని డిప్యూటీ సీఎం కే నారాయణస్వామి అన్నారు. శనివారం సింహరాజపురంలో సర్పంచ్ భాస్కర్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి శివ ప్రకాష్ రాజు సమక్షంలో సచివాలయ కన్వీనర్లు, గహ సారథులకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిప్యూటీ సీఎం కే నారాయణస్వామి మాట్లాడుతూ గహసారథులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, వైసీపీకి వెన్నెముక లాంటి వారని తెలిపారు. ప్రతి ఇంటికీ గహ సారథులు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తే రానున్న ఎన్నికల్లో వైసీపీకి 175 సీట్లు రావడం ఖాయమన్నారు. 98 శాతం ఇచ్చిన హామీలను అమలు చేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని తెలిపారు. ప్రజలకు అందుతున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేక చంద్రబాబు



జగన్‌మోహన్ రెడ్డిపై బురద చల్లుతున్నారని తెలిపారు. జగనన్నే మా భవిష్యత్తు స్టిక్కర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీడీ నెల్లూరు అడ్వైజర్ సాయి కిషోర్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు అన్నలగ, మండల కన్వీనర్ తులసి యాదవ్, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షురాలు ఇందిరమ్మ, నాయకులు సుబ్రమణ్య రెడ్డి, కేశవరెడ్డి, సర్పంచులు మహేష్ బాబు, అయ్యప్ప, సిబా, లిల్లీ, అనురేఖ, నరసింహరాజు, జీవిత, రైతు భరోసా ఛైర్మన్ పోలయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత నరేంద్ర

ప్రజాశక్తి-కార్వేటినగరం: చారిత్రక కళా ఖండాలకు నియలం కార్వేటినగరం అని ప్రముఖ కవి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత మధురాంతకం నరేంద్ర అన్నారు. శనివారం జిల్లా విద్యాశిక్షణా సంస్థ(డైట్)లో చిత్తూరు జిల్లా ప్రముఖ రచయిత ఆర్సీ కష్ణస్వామిరాజు రచించిన కార్వేటినగరం కథలు, బాలల కథల పుస్తకాన్ని డైట్ ప్రిన్సిపల్ శ్రీరాం పురుషోత్తం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి, ఎస్వీ యూనివర్శిటీ ప్రొఫెసర్ నరేంద్ర మాట్లాడుతూ అందరికీ మంచిని నేర్పే చక్కటి కథ, రచనలను అందిస్తున్న రచయిత కష్ణస్వామి సేవలు అభినందనీయమన్నారు. రచనలను డైట్ కళాశాలలో ఆవిష్కరించడం వారి ఛాత్రోపాధ్యాయులకు గొప్ప ప్రేరణ కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం పుస్తక సమీక్ష నిర్వహించిన ప్రముఖ బాలల కథ రచయిత హరికిషన్ మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు కనీసం పది కథలు నేర్చుకోగలిగితే విద్యార్థుల హదయాలను గెలుచుకోగలుగుతారని చెప్పారు. అలాగే కష్ణస్వామిరాజు రచించిన కథలు స్థానిక అంశాలను స్పశిస్తూ చక్కటి సందేశాన్ని అందిస్తున్నాయని గుర్తు చేశారు. అనంతరం రచయిత ఆకాశవాణి విశ్రాంతి అధికారి ఆకుల మల్లేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ వత్తి ఉత్కష్టమైనదన్నారు. ఉపాధ్యాయులు తమ వ్యక్తిత్వం ద్వారా బావిభారత పౌరులను తీర్చిదిద్దగలరని, సాహిత్య కార్యక్రమాలలో పాల్గొనడంతో జ్ఞానాభివద్ధిని పెంపొందించుకోవచ్చని సూచించారు.

పుస్తక రచయిత తనకు ఎదురైన అనుభవా లను, నీతిని జోడించి కథల ద్వారా ఆవిష్కరించారని, ఇప్పటి వరకు 11 కథా సంపుటలను వెలువరించినట్లు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఆవిష్కరించిన కార్వేటినగరం కథల పుస్తకాన్ని డైట్ అధ్యాపకులకు పంపిణీ చేశారు. ఈ క్రమంలో భాగంగా కథా రచయిత కష్ణస్వామిరాజు, కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తం, విశ్రాంత ఉద్యోగ సంఘం అధ్యక్షులు భాస్కర్‌రాజు, అరుణాచలంరెడ్డి, అధ్యాపకులు కలిసి జ్ఞాపికను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు చెంగల్రాజు, గాజుల నాగేశ్వర రావు, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కిరణ్, రచయిత ప్రకాష్, నాగరాజునాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వేలంలో గ్రామ పంచాయతీకి ఆదాయం

ప్రజాశక్తి-వి.కోట: మేజర్ గ్రామపంచాయతీ వి.కోటలో వివిధ మార్కెట్లకు శనివారం నిర్వహించిన వేలముల్లో రూ.26,50,000 ఆదాయం లభించినట్లు సర్పంచ్ పిఎన్ లక్ష్మి తెలిపారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ పిఎన్ లక్ష్మి అధ్యక్షతన వివిధ మార్కెట్లకు బహిరంగ వేలం నిర్వహించారు. ఈ కార్యక్రమం చిత్తూరు డివిజనల్ పంచాయతీ అధికారిణి టి లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. వారపు కూరగాయల సంతలో రుసుములు వసూలు చేసుకునే హక్కు రూ.2,55,000, దినసరి కూరగాయల సంత మార్కెట్ రూ.4 లక్షలు, ప్రైవేట్ బస్టాండ్ రూ.9,05,000, వారపు పశువుల సంత మార్కెట్ రూ.4,20,000, గొర్రెలు, మేకల సంత మార్కెట్ రూ.4,75,000, జంతు వదశాల రూ.15,000, కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్వహణ రూ.1,80,000, మొత్తం 2023–24 సంవత్సరానికి గాను రూ.26,50,000 ఆదాయం వివిధ మార్కెట్ల వేలంలో లభించిందన్నారు. గతేడాది కంటే ఈసారి రూ.5 లక్షలు అధికంగా పంచాయతీకి ఆదాయం వచ్చిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పిఎన్ నాగరాజు, ఈవో యాదవపతి, బిల్ కలెక్టర్ పథ్వి, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇంటి స్థలాలు మంజూరు

ప్రజాశక్తి-రామకుప్పం: మండలంలో నిరుపేదలైన అర్హులందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలని చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ భరత్ పేర్కొన్నారు. శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలు ప్రారంభించి బిల్లులు సకాలంలో లబ్ధిదారుల ఖాతాలకు జమ చేయాలన్నారు. అలాగే ఇంటి స్థలాలను మంజూరు చేసేందుకు పంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు చొరవ తీసుకోవాలన్నారు. గ్రామాల్లో వేసవికాలం మొదలైందని త్రాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలోనూ 104 వైద్య సేవలు ప్రజలకు అందించాలని కోరారు. మండలంలో ఉపాధ్యాయుల కొరత ఉందని చిత్తూరులో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి నితిన్ రెడ్డి సమావేశంలో ప్రసంగించారని.. దీంతో ఉన్నతాధికారుల చొరవతో ఉపాధ్యాయుల కొరతను భర్తీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో నాడు–నేడు పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. సీఎం జగన్

మోహన్ రెడ్డి నాయకత్వంలో అనేక పథకాలతో ప్రజలు లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిథులు గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలపై సత్వరమే పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బాబు రెడ్డి, కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచులు మురళి, రాజగోపాల్, కో ఆప్షన్ సభ్యుడు బర్కతుల్లా, సింగిల్ విండో ఛైర్మన్ వేణుగోపాల్ గౌడ్, ఎంపీడీవో రాధాకష్ణ, తహశీల్దార్ మురళి, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిథులు పాల్గొన్నారు.

జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులకు సన్మానం

ప్రజాశక్తి-శాంతిపురం: మండలంలోని సచివాలయంలో నూతనంగా జిల్లా అనుబంధ విభాగ అధ్యక్షులుగా పదవి పొందిన శాంతిపురం మండల నాయకులకు ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, మండల కన్వీనర్ బుల్లెట్ దండపాని, ముఖ్య నాయకులచే సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్ష స్థానాల్లో మండలం నుండి ముగ్గురికి ప్రాధాన్యం కల్పిస్తూ గురువారం పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. మండల పరిధిలోని దండి కుప్పం గ్రామ పార్టీ సీనియర్ నాయకుడు జె.రఘురామిరెడ్డికి వైఎస్సార్ టియుసి జిల్లా అధ్యక్ష పదవిని కేటాయించారు. అలాగే గుండి శెట్టిపల్లి గ్రామం అశ్వత్ బాబుకు జిల్లా పార్టీగ్రీవెన్స్ అధ్యక్షుడిగా స్థానం కల్పించారు. మొరసనపల్లి గ్రామం కురబ సుబ్రహ్మణ్యంకు జిల్లా వైసీపీ బిసి విభాగం అధ్యక్షుడిగా స్థానం కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ తమ సేవలను

గుర్తించి పార్టీ అనుబంధ విభాగాల్లో స్థానాలు కల్పించారు. తమకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు కె ఆర్ జె భరత్‌లకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తమకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి కషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెప్పోత్సవంపై ఆదిదేవుడు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలో స్వయంభుగా వెలిసిన శ్రీ కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామికి మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం తెప్పోత్సవంపై ఆదిదేవుడు భక్తులకు దర్శనం గావించారు. ఉభయదారులుగా మొగిలి గణేష్ బాయ్స్ వ్యవహరించారు. మొదట స్వయంభు మొగిలీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఉత్సవ విగ్రహాలను కోనేరులో తెప్పోత్సవం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ వంశపార ధర్మకర్త విజయ్ కుమార్, కార్యనిర్వహణాధికారి మునిరాజులు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో విద్యుత్ దీపాలు ఏర్పాటు : కమిషనర్

చిత్తూరు అర్బన్ : నగరపాలక సంస్థ పరిధిలో పూర్తిస్థాయిలో విద్యుత్ దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ డాక్టర్ జె అరుణ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి కమిషనర్ నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ దీపాలను పరిశీలించారు. కొండారెడ్డిపల్లి పరిధిలో పుత్తూరు రోడ్డులో విద్యుత్ దీపాలను పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు కోసం సత్వరం సమగ్ర సర్వే నిర్వహించాలని, ఏ ప్రాంతాల్లో ఎన్ని విద్యుత్ దీపాలు అవసరమో నివేదికలు తయారు చేయాలన్నారు. పాడైన విద్యుత్ దీపాల మరమ్మతులను పూర్తి స్థాయిలో చేయించాలన్నారు. అనంతరం కమిషనర్ స్థానికంగా పలు హోటళ్లను తనిఖీ చేశారు. శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఫ్రిజ్‌ల్లో నిల్వ చేసిన మాంసం, ఇతర ఆహార పదార్థాలను వినియోగించరాదన్నారు. కార్యక్రమంలో ఎంఈ ధనలక్ష్మీ, డీఈలు రమణ, వెంకట ప్రసాద్, ఏఈ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: కొత్తపల్లిమిట్ట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పనిచేసి పదవీ విరమణ చేసిన రాజారెడ్డికి పాఠశాల తోటి ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశం శనివారం ఏర్పాటు చేశారు. వారు గతంలో పాఠశాలకు ప్రార్థనా వేదికల (కళాభవన్ స్టేజ్) ను నిర్మించి విరాళంగా ఇచ్చినట్లు గుర్తు చేసుకున్నారు. వారి మిత్రులు ఫణీంద్రతో కలిసి పాఠశాలకు వచ్చారు. రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ గోపాలకష్ణ, పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న స్థానికులు సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పారిశ్రామిక వేత్త ఫణీంద్ర మాట్లాడుతూ పిల్లలు కష్టపడి చదవకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ఆయన 10వ తరగతి పిల్లలకు విజయసాధన మెటీరియల్‌ను, పరీక్ష ప్యాడ్లు, పెన్లు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం గోపాలకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ అలవరచుకొని బాగా చదివి అన్ని సబ్జెక్టుల్లో ఉన్నతమైన మార్కులు సాధించాలని కోరారు. అనంతరం రాజారెడ్డి, ఫణీంద్రలకు పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బందం దుశ్శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాజారెడ్డి శిష్యులు హాజరయ్యారు.

విద్యార్థులకు పారిశ్రామిక శిక్షణ

ప్రజాశక్తి-సత్యవేడు రూరల్ : సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు పారిశ్రామిక శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు, హెచ్ఆర్ మేనేజర్ జనార్దన్ మాట్లాడుతూ మాట్లాడుతూ డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్న పది మంది విద్యార్థులు పారిశ్రామిక శిక్షణ జాబ్ డ్రైవ్‌లో ఎంపికైనట్లు తెలిపారు. యాక్సలెన్ట్ ఫార్మా సైన్స్ సంస్థ మేనేజర్ అభిలాష్ మాట్లాడుతూ పారిశ్రామిక శిక్షణ జాబ్ డ్రైవ్ లో ఎంపిక అయిన విద్యార్థులకు ఏటా రూ.2.20 లక్షలు ఉపకార వేతనం అందిస్తామని తెలిపారు. కళాశాల అధ్యాపకులు జి. సామ్యూల్ అరవింద్, ఎస్. హరిప్రసాద్, ఎం. హరిప్రసాద్, ఢిల్లీ ప్రసాద్, రవిశంకర్, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్: పిఇఎస్ పబ్లిక్ పాఠశాలలో 26వ తేదీ ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు విద్యాసంస్థల కులపతి డాక్టర్ ఎం.ఆర్ దొరస్వామి చెప్పారు. పిఇఎస్ విద్యాసంస్థలు స్థాపించి 50 వసంతాలు పూర్తి చేసుకన్న సందర్భంగా కుప్పం పిఇఎస్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని, ఎస్పి రిశాంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని తెలిపారు. గుండె, నరాల శస్త్ర చికిత్స, మూత్రకోశ వ్యాధుల చికిత్స, కిడ్నీ వ్యాధుల చికిత్స, మధుమేహ వ్యాధి, చిన్నపిల్లల వైద్యం, జనరల్ సర్జరీ శస్త్ర చికిత్స, ఎముకలు, కీళ్ల వైద్యం, కంటి వైద్యం, చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలకు నిపుణులైన అనుభవం గల వైద్యుల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

విద్యుత్ కోతలపై రైతుల ధర్నా

ప్రజాశక్తి-రామకుప్పం: మండల పరిధిలోని 89 పెద్దూరు గ్రామ పంచాయతీలో విద్యుత్ కోతలపై స్థానిక రైతులు ధర్నా చేశారు. శనివారం 11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతులు బైఠాయించి విద్యుత్ కోతలు లేకుండా నిరంతరం సరఫరా చేయాలని నిరసన తెలిపారు. ఎండల తీవ్రతకు పంటలు ఎండిపోతున్నా యన్నారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో తెలియక అయోమయం పరిస్థితి నెలకొంది అన్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరాతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి పంట సాగు చేస్తుంటే విద్యుత్ కోతలతో నష్టపోతున్నామని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ సరఫరా సక్రమంగా ఇవ్వాలని స్థానిక రైతులు కోరారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మొగిలి వారిపల్లిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు.. మండలంలోని మొగిలి వారిపల్లిలోని దొరస్వామి కుమారుడు బాలాజీ ఆర్టీసీలో డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లోనే చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. శవ పంచనామా కోసం బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మరో ఘటనలో...

కుటుంబ సభ్యులు మందలించడం తో ఆత్మహత్య చేసుకున్న సంఘట న బంగారుపాళ్యం మండలంలోని ఎగవ బంధాల పల్లి గ్రామం వద్ద శనివారం చోటుచేసుకుంది. సీఐ నరసింహారెడ్డి తెలిపిన సమాచారం మేరకు..సోమల మండలానికి చెం దిన అన్నిగారిపల్లి కన్నయ్య కుమా రుడు భూషణ య్య కీరమంద గ్రామంలో నాగరాజ కుమార్తె ను వివాహం చేసు కున్నాడు. గత పది రోజులుగా ఏ పనికీ వెళ్లక ఖాళీగా తిరుగుతుండటంతో కుటుంబ సభ్యులు మందలించారు. దీంతో మండలంలోని ఎగవ బంధాల పల్లి పెద్ద చెరువు వద్ద చెట్టుకు ఉరివేసుకుని మృతిచెందాడు. శవ పంచనామాకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించించినట్టు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కారు, ట్రాక్టర్ ఢీ

ప్రజాశక్తి-నగరి: మండలం లోని ఎం.కొత్తూరు గ్రా మంలో శనివారం వేకువ జామున నాగలాపురం రోడ్డులో వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక వేగంగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌ను ఢీకొన్న కారు రోడ్డుపక్కనే ఉన్న చెట్లలో పడింది. ఢీకొన్న వేగానికి ట్రాక్టర్ ట్రక్కు నుండి టయర్లు విడిపోయి ట్రక్కు నేలకొరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.

పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

ప్రజాశక్తి-నగరి: నగరి, నింద్ర, విజయపురం మండలాల్లో గడప గడపకు మన ప్రభుత్వం, నాడు–నేడు, జలజీవన్ మిషన్ పథకాల్లో మంజూరు చేసిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శంకర్ బాబు అన్నారు. శనివారం స్థానిక ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయానికి విచ్చేసిన ఆయన డీఈ, ఏఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వివిధ పథకాల్లో మంజూరైన పనుల తీరుపై ఆరాతీశారు. నగరి, నింద్ర, విజయపురం మండలాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఎంపికచేసిన ప్రభుత్వ ప్రాధాన్యత కల్గిన పనులను త్వరతగతిన పూర్తిచేయాలని ఆ పనులకు నిధులు మంజూరైందని సూచించారు. అనంతరం జలజీవన్ మిషన్‌లో మంజూరైన రక్షిత నీటి సరఫరా పనులను పరిశీలించారు. ప్రతి ఇంటి ఆవరణలో త్రాగు నీటి కొళాయి ఏర్పాటు చేయాలని సూచించారు. పై పథకములలో చేపడుతున్న పనులకు నిధులు కొరత లేనందున చెల్లింపులలో ఎటువంటి జాప్యం ఉండదన్నారు. ప్రతిసచివాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ నిధుల ద్వారా కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ల నిర్మాణం చేపట్టడమైందన్నారు. వీటికి ఎటువంటి నిధుల కొరత లేదని, వీటిని మార్చి లోగా పూర్తి చేయాలన్నారు. అనంతరం నగరి, విజయపురం మండలాల్లో జరుగుతున్న నాడు–నేడు పనులను పర్యవేక్షించారు. మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయవలెనని తగు సూచనలు ఇవ్వడమైనది. నాడు–నేడు పనుల కోసం ఖర్చుపెట్టి రివాల్వింగ్ ఫండ్ ఖర్చు చేసే కొద్దీ జమ అవుతూ ఉంటుందన్నారు. అన్ని పనులను ఎటువంటి నాణ్యతా లోపం లేకుండా సకాలంలో పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ ఆర్.సతీష్ కుమార్, ఏఈఈలు ఆర్.శైలేంద్ర, కెవి శ్రీకాంత్, అంజేరయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సైనిక పాఠశాలకు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని బ్రాహ్మణపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఎం.మోహన్ కలికిరి సైనిక పాఠశాలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారిణి హేమలత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కలికిరి సైనిక స్కూల్ పాఠశాలకు నిర్వహించిన అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాడన్నారు. ఆల్ ఇండియాలో ర్యాంక్ 61398 సాధించినట్లు తెలిపారు. వ్యవసాయ కుటుంబంలో జన్మించిన మోహన్ సైనిక పాఠశాలకు ఎంపిక కావడం పెద్దపంజాణి మండలానికి గర్వకారణమని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థి మోహన్‌ని పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.E.P.NO. 18 OF 2022
O.S.NO. 362 OF 2015

Between
Veerapalle Devarajulu Naidu
.......Decree Holder/Plaintiff
And
Ontimitta Lakshmi Prasad,
....Judgement Debtor/Defendant

NOTICE TO JUDGEMENT DEBTOR

To
Ontimitta Lakshmi Prasad,
S/o Ontimitta Sreeramulu
G.Errepalle Village,
H/o Polakala, Irala Mandal,
Chittoor District

Please take notice that the Decree Holder have filed the above EP against you for the attachment of the EP Schedule mentioned property under Order 21 rule 22 and Rules 54,64 & 66 of C.P.C and sell the same in public court auction and posted to 16-03-2023 for your appearance. If you do not appear on the above date at 10.30 A.M either in person or through an advocate,the matter will be decided exparte.

Sd/-P.RAMAMOORTHY NAIDU,
Advocat for the petitioner/Decree Holder
Place : Chittoor, Date :24.02.2023